శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కామాక్షితాయికి లక్షకుంకుమార్చన



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీమల్లికారు ్జనస్వామి కామాక్షితాయి సన్నిధిలో వైభవంగా లక్షకుంకుమార ్చన పూజా కార ్యక్రమాలు నిర్వహించారు. కె.యం జయకుమార్ ,రీజ,కుమారుడు దీపక్‌నాయక్, ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఉభయకర్తలను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

## 6న జిల్లాకు ముఖ్యమంత్రి రాక



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 6న జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా పెన్నానదిపై నెల్లూరు-సంగంల వద్ద నిర్మించిన బ్యారేజ్‌లను ఆయన జాతికి అంకితం చేయనున్నారు. ఆగస్టు 30న జరగాల్సిన ఈ కార్యక్రమాలు వాయిదా పడ్డ విషయం విదితమే.

# వాడవాడలా ఘనంగా వినాయక చవితి వేడుకలు





**నెల్లూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త-హరనాధపురం** వాడవాడలా వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాలలో గణపయ్య విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. వివిధ రకాల ఆకృతులతో తయారయిన వినాయక ప్రతిమలను తిలకించేదుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. గత రెండేళ్ళగా కరోనా కారణంగా పూజలందుకోని గణేషుడు ఈఏడాది భక్తులకు ధర్శనబాగ్యం కల్పించి కనువిందు చేశాడు. గణేష్ ఉత్స్ వ కమిటి నిబందనల మేరకు నగరంలోని వేదాయపాళెం సెంటర్, బివి నగర్, బార్యాస్ సెంటర్, బాలాజీ నగర్, రామలింగా పురం, మసీద్‌సెంటర్, నిప్పోసెంటర్, కరెంట్ ఆఫీస్‌సెంటర్, మూలాపేట, స్టొన్‌హౌస్ పేట, రేబాల వారి వీధి, మండపాల వీధి, కాపువీధి, సంతపేట, కనకమహల్ సెంటర్ తదితర ప్రాంతాలలో గణనాధుడు కొలువుదీరాడు. ప్రధానంగా బాలాజీనగర్‌లోని రైస్‌మిల్లు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సూర్యవాహన గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలచాడు. వినాయక ప్రతిమను ఏర్పాటు చేసిన ప్రాంగణంలో వినూత్నంగా గాజు గ్లాసుపై భక్తులు నడిచి వెళ్ళి దర్శనం చేసుకునే విధంగా ఉండడంతో ఆయా ఏర్పాట్లను చూసేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. అలాగే సిఎంఆర్, చందన బ్రదర్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఎండు కొబ్బరి చిప్పలతో కూడి విఘ్నేశ్వరుడు, కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం, నెమలి పించములతో స్టొన్‌హౌస్ పేటలో కొలువుదీరిన అగ్రగణ్యుడు, వేదాయపాళెం, బివి నగర్ సెంటర్, మండపాల వీధి తదితర ప్రాంతాలలో భారీ గణనాధుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

**గణేష్ ఘాట్‌లో ప్రారంబమయిన వినాయక విగ్రహాల నిమజ్జనం**

ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్దానం సమీపంలో నెక్లెస్‌రోడు వద్ద రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఘాట్‌లో వినానాయక నిమజ్జన కార్యక్రమాలు మొదలయ్యాయి. బుధ,గురువారాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు గణేష్ ఘాట్ వద్ద వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులకు ఎలాంటి యిబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నెల్లూరు చెరువులో బోట్ షికారు, వివిధ ప్రముఖ కాణిపాకం వరసిద్ది వినాయక ఆలయం, ముంబాయి సిద్ది వినాయక ఆలయం, అయినపల్లి విఘ్నేశ్వర ఆలయం, జొన్నవాడ కామాక్షమ్మ ఆలయం, బిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయంతోపాటు గొలగమూడి శ్రీభగవాన్ వెంకయ్యస్వామి ఆలయాల నుండి తెప్పించిన ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలను కోటంరెడ్డి భక్తులకు పంపిణీ చేస్తున్నారు. పర్యాటక కేంద్రంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు కోటంరెడ్డి చేస్తు_న్న కృషిని పలువురు భక్తులు ప్రశంశిస్తున్నారు.



# సీఎం పర్యటన విజయవంతానికి చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపధ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయన పర్యటన విజయవంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. నెల్లూరుబ్యారేజ్-మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజ్‌లను ప్రారంభించేందుకు ఈనెల 6న ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపధ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు కలెక్టర్ గురువారం సాయంత్రం జిల్లాపరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వివిధ బాధ్యతలను జిల్లా అధికారులకు అప్పజెప్పడం జరిగిందని..ఎవరికి కేటాయించిన విధులు వారు బాధ్యతతో నిర్వర్తించి ఎటువంటి పొరపాట్లు జరక్కుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ప్రణాళికాబద్దంగా చేయాలన్న ఆయన సంగం-నెల్లూరు ప్రాంతాలలో ప్రోటోకాల్ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాలు పడుతున్న నేపధ్యంలో అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్న చక్రధర్‌బాబు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. సంగంలో బహిరంగసభ జరుగనున్న నేపధ్యంలో అక్కడ ప్రోటోకాల్ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్న కలెక్టర్ కోవిడ్ ప్రోటోకాల్ ఖచ్చితంగా అమలచేయాలన్నారు. సంబంధిత ప్రాజెక్టల ప్రాధాన్యత..నిర్మాణాలపై సంగం బ్యారేజ్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయాలని ఆయన ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కాగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, ఏఎస్పీలు హిమవతి, చౌడేశ్వరి, శ్రీనివాసరావు, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, తెలుగుగంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి, జలవనరులశాఖ ఎస్‌ఈ కృష్ణమోహన్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్, ట్రాన్స్‌కో ఎస్‌ఈ విజయకుమార్‌రెడ్డి, డిఎం సివిల్‌సప్లైస్ కార్పోరేషన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉచిత ప్రసాద వినియోగం



**నెల్లూరురూరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త** నగరంలోని స్వర్ణాల చెరువు వినాయక నిమజ్జన సందర్భంగా జిల్లాలో సుప్రసిద్ద దేవస్థానాల నుండి ప్రసాదాలను భక్తులకు ఉచితంగా అందజేస్తామని స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఘాట్‌లో బోట్ షికారును గురువారం ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. రొట్టెల పండుగ, శ్రీవేంకటేశ్వర వైభవోత్స వాలు వరుసగా విజయవంతమైన నేపధ్యంలో ప్రస్తుతం గణేష్ నిమజ్జనోత్స వాన్ని సమిష్టి కృషితో దిగ్విజయం చేయాలని కోరారు. ఈమేరకు సంబంధిత అధికారులతో సమీక్షించామన్నారు. ప్రజల ఆకాంక్ష, గణేష్ ఉత్స వ కమిటి సూచనల మేరకు ఏర్పాట్లు పగడ్బందీగా చేశామన్నారు. ఒకే రోజు నిమజ్జనం జరిపేందుకు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు మిత్రమండళ్ళు సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనోత్స వాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బోట్ షికారును సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ విజయలక్ష్మి, వైకాపా నాయకులు మిద్దె మురళీకృష్ణ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త



**కలువాయి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని కుల్లూరు గ్రామంలో బుధవారం మద్యం మత్తులో కట్టుకున్న భార్యను భర్త కడతేర్చిన విషాదసంఘటన చోటు చేసుకుంది.కలువాయి ఎస్ఐ ప్రభాకర్ సమాచారం మేరకు కుల్లూరు గ్రామానికి చెందిన ధర్మయ్య తన భార్య మంగమ్మ (44) దారుణంగా కత్తితో నరికి చెంపాడని చెప్పారు. నిందితుడు ధర్మయ్యపై పలు ఎర్రచందనం కేసులు కూడా నమోదు అయి ఉన్నాయని తెలిపారు.

మంగమ్మ బ్రతుకుతెరువుకోసం గతంలో కోవైట్‌కి వెళ్లి వచ్చిందని ఈక్రమంలో మల్లి కోవైట్‌కి వెల్లేందుకు సమయం రావడంతో భార్యను పంపేందుకు ఇష్టంలేని ధర్మయ్య రెండు రోజులుగా తన భార్య మంగమ్మతో తరచు గొడవపడుతున్నట్లు తెలిపారు.మంగళవారం రాత్రి ఇద్దరి మద్య గొడవ జరిగి మద ్యం మత్తులో ఆగ్రహానికి గురైన ధర్మయ్య కత్తితో మంగమ్మపై దాడి చేయగా అక్కడిక్కడే కుప్పకూలి మృతి చెందింది. ఈ విషయం తన కూతురికి తెలియపరచి దర్మయ్య పరారైయ్యాడు.

విషయం తెలుసుకున్న పొదలకూరు సిఐ సంఘమేశ్వరరావు,ఎస్ఐ ప్రభాకర్‌రావు, సంఘటనా స్దలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

పండుగ సమయంలో సంతోషాలతో ఉన్న సమయంలో ఒక్కసారి గ్రామంలో విషాదచాయలు

## వసతి గృహాల నిర్వహణ సక్రమంగా ఉండాలి



**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 1 ప్రభాతవార్త** జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతిగృహాలు,గురుకుల పాఠశాలల నిర్వహణలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ మందారాణి సూచించారు.జిల్లా కేంద్రమైన ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని గిరిజన,గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్,సహాయ సంక్షేమశాఖ అధికారులు,గిరిజన సంక్షేమ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.వసతి గృహాల్లోను,గురుకుల్లాలోనూ విద్యార్డుల సంఖ్యలో పెంచేందుకు కృషిచేయాలని అలాగే నాడు-నేడు కింద నిధులు మంజూరైన వసతి గృహాలు,గురుకుల పాఠశాలల పనులను సత్వరం పూర్తిచేయాలని సూచించారు.వసతి,గృహాలు గురుకుల పాఠశాల ఆవరణాలలో కోవిడ్-19 నియమనిబంధనలను పాటించాలన్నారు.మోను ప్రకారం విద్యార్థులకు ఆహారం అందజేయాలని సూచించారు.జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి పరిమళ పాల్గొన్నారు.

## కరెన్సీ కట్టలే భరణాలుగా..
## పాటూరులో వినాయకుడు



**కోవూరు,సెప్టెంబర్1ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ గ్రామంలోని తూర్పు వీధిలో ఆ ప్రాంత మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరెన్సీ నోట్ల వినాయకుని విగ్రహం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.

అందరికన్నా భిన్నంగా తమ గణనాధుడు ఉండాలనే తలంపుతో ఈ ప్రాంత మిత్రమండలి 6 లక్షల రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో అలంకారం చేశారు. ఈ కరెన్సీ అలంకారం చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తున్నారు.

## కావలికి వచ్చిన డిజిపి రాజేంద్రనాధ్‌రెడ్డి

**కావలి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధ్‌రెడ్డి కుటుంబ సభ్యులతోగురువారం సాయంత్రం కావలి పోలీసు గెస్ట్‌హౌస్‌కు విచ్చేశారు. కుటుంబసభ్యులతో తిరుమలకు వెళుతూ మార్గమధ్యంలోని కావలి పోలీసు గెస్ట్‌హౌస్‌లో కొన్ని నిముషాలపాటు ఉన్నారు. జిల్లా ఎస్పీ విజయ్‌రావు, పోలీసు అధికారులు డిజిపికి స్వాగతం పలికారు. కుటుంబసభ్యులతో ఆయన తిరుమలకు వెళ్లారు.

# అన్ని వసతులతో నిమజ్జన ఏర్పాట్లు



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్ వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 2, 4 తేదీల్లో జరిగే నిమజ్జనం కార్యక్రమం కోసం ఘాట్ వద్ద 4 భారీ క్రేన్‌లు, మర బోట్‌లు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రిపూట లైటింగ్, సిసి కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం మైక్ అనౌన్స్‌మెంట్ తదితర వసతులు కల్పించామని తెలిపారు. అలాగే పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో వంద మంది కార్మికులు, 6 మంది శానిటరీ ఇన్స్‌పెక్టర్లను కేటాయించి ట్రాక్టర్లు, చెత్త సేకరణ ఆటోలతో ఘాట్ ప్రాంగణం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ వివరించారు. నిమజ్జనం జరిగే చెరువు ప్రాంతంలో ఆకులు, పూలు, ఇతర వ్యర్థాలు వేయకుండా భక్తులకు సూచనలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని, పూలు, పత్రి, ఇతర సామగ్రిని పారిశుధ్య విభాగం సిబ్బందికి అందజేయాలని భక్తులకు కమిషనర్ సూచించారు. ఘాట్ ప్రాంగణం వద్ద అన్ని రక్షణా చర్యలతో పాటు భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే నిమజ్జన విగ్రహాలను ప్రణాళికాబద్ధంగా ఘాట్ ప్రాంతానికి తీసుకొచ్చేలా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** సంగంలో ఈనెల 6 వ తేది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉండడంతో గురుకుల పాఠశాల ఎదురుగా ఏర్పాటు చేస్తున్న సభాస్దలాన్ని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలసిరి రఘురాంలు పరిశీలించారు. అనంతరం బ్యారేజి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పనులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు,హెలిప్యాడ్ స్దలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణకుమారి, తహసిల్దారు జయవర్ధన్, వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి ,కోటు రమణారెడ్డి,రవీంద్రరెడ్డి,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి,కాకు మదుసూదన్‌యాదవ్,సూరి మదన్‌మోహన్‌రెడ్డి,చందు,వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**ఉలవపాడు రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** మండలంలో ఖాళీగా ఉన్న 15వ విడత 4 వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల ఎంపీడీఓ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా పురం -1, కరేడు(2)-1, కరేడు(3)-1, పెద్దపుట్టపుపాలెం -1 చొప్పున మొత్తం నాలుగు వాలంటీర్ల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు ఉండాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. 6న దరఖాస్తుల పరిశీలన, 7 నుంచి 8వ తేదీ వరకు ఇంటర్వ్యూల నిర్వహణ, ఎంపిక ప్రక్రియ, 9న నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

## 3న అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు

**చేజర్ల, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** పొదలకూరు ప్రాజెక్ట్ పరిధిలోని చేజర్ల మండలంలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ కార్యకర్త, ఆయా ల పోస్టులకు ఈనెల 3న ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరగను న్నాయని ఇన్‌చార్జ్ సిడిపిఓ మురగళ్ళఅన్నపూర్ణ తెలిపారు. నాగులవెల టూరు హెచ్‌డబ్ల్యు ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, కాకివాయి, బొగ్గులవారికండ్రిక, మాముదూరు-2లలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు విద్యార్హతలు, పుట్టి నతేదీ ధృవీకరణ పత్రం , తహసిల్దార్‌చే జారీ చేయబడ్డ కులం, నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్వ్యూ కాల్‌లెటర్, ఇతర అర్హతలకు సంబం ధించిన సర్టిఫికేట్లు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు , రశీదులను తమ వెంట తీసుకురావాలని ఆమె సూచించారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు

చేజర్ల,సెప్టెంబర్1,ప్రభాతవార్త: చేజర్ల మండలంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లోను యువత పోటాపోటీగా ఈ ఏడాది గణనాధుని ఉత్సవాలను నిర్వహించారు. గ్రామాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు వర్క్ ఫ్రం హోమ్ చేస్తూ అందుబాటులో ఉండడం వలన ఎక్కువ గ్రామాల్లో వారి ఆధ్వర్యంలోనే ఈ ఉత్సవాలు జరిగాయి. అన్నదానాలు , సాంస్కృతిక కార్యక్రమాలు డిజె , తప్పెట వాయిద్యాలు, పోటాపోటీగా నిర్వహించడంతోపాటు వినాయకుని లడ్డు విక్రయాల్లోను పోటాపోటీగా వేలంలో దక్కించుకున్నారు. కొన్ని గ్రామాల్లో శుక్రవారం 3వరోజు కావడంతో గురువారం సాయంత్రమే వినాయక నిమజ్జనం చేశారు. గత రెండేళ్ళుగా కరోనాకారణంగా వినాయకచవితి వేడుకలు నిర్వహించకపోవడంతో ఈ ఏడాది అన్ని గ్రామాల్లోను , అన్ని వీధుల్లోను అన్నదానాలు , భజనలు , కోలాటాలు నిర్వహించారు . బుధవారం ఉదయం వినాయకుని ప్రతిష్టించిన అనంతరం పూజలు నిర్వహించి స్వామివారికి ఉండ్రాళ్ళు, పూర్ణాలు, రకరకాల పిండివంటలతో నైవేధ్యాలు సమర్పించారు. మరికొన్ని గ్రామా ల్లో మూడురోజులపాటు మూడుపూటలా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రెండేళ్ళుగా సాంస్కృతిక కార్యక్రమాలు లేకపోవడం, ఉత్సవాలు లేకపోవడంతో యువత ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ ఉట్టిమహోత్సవాన్ని నిర్వహించి ఘనంగా ఊరేగించారు. గురువారం సాయంత్రం సమీపంలోని చెరువులు, డ్యామ్‌ల వద్ద నిమజ్జనం చేశారు.

## పిఎం కిసాన్ గడువు పొడిగింపు

**చేజర్ల,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** మండలంలోని రైతులు ప్రధానమంత్రి కిసాన్‌యోజన పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 9వరకు గడువు పొడిగించారని వ్యవసాయాధికారి వి.శశిధర్ పేర్కొన్నారు. పిఎం కిసాన్ నిధులు పొందాలంటే తప్పనిసరిగా ఆర్‌బికెల వద్ద కానీ, సిఎస్‌సి సెంటర్ల వద్ద కానీ ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం పంటలు వేస్తున్న, వేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్‌ను చేయించుకోవాలని ఆయన తెలిపారు.

## రోడ్డుపై ఉన్న చెట్టును తొలగించిన పోలీసులు

**వలేటివారిపాలెం సెప్టెంబరు 1, ప్రభాతవార్త**, మండలంలోని చుండి గ్రామసమీపాన జాతీయరహదారి పక్కన గల చెట్టు విరిగి రోడ్డుపై బుధవారం పడింది.దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిం ది.ఈ విషయం గమనించిన వలేటివారిపాలెం ఎస్సై సుదర్శన్ ఆధ్వర్యంలో వీవీపాలెం పోలీసులు రమేష్, శ్రీనివాసులు తదితరులు సహకారంతో పొక్లెయినర్ ఉపయోగించి రోడ్డుపై పడిన చెట్టును తొలగించారు. దీంతో వాహనాలకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు.ఈ విషయంలో సకాలంలో స్పందించిన పోలీసులును వాహనచోదకులుతోపాటు పలువురు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్‌లో ప్రధమస్దానంలో శరణ్య



**వలేటివారిపాలెం సెప్టెంబరు 1, ప్రభాతవార్త,**కందుకూరు పట్టణానికి చెందిన కొచ్చెర్ల శరణ్య ఇంటర్ పరీక్షా పలితాల్లో జిల్లా స్దాయిలో ప్రధమ స్దానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో 470మార్కులకు 466మార్కులు సాధించింది.ఈమె పట్టణంలోని బీఆర్ ఆక్స్‌ఫరడ్ కాలేజిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది.మార్చి-2022లో జరిగిన పరీక్షల్లో ఈమెకు ఇంగ్లీషులో 94 మార్కులుతో మొత్తం 464మార్కులు వచ్చాయి. ఇంకా ఎక్కువ మార్కులు నిమిత్తం ఆమె మరలా ఇంగ్లీషులో సప్లమెంటరీ పరీక్షకు హాజరయ్యారు.దీంతో మరో 3మార్కులు అదనంగా సాదించింది. మొత్తం 470మార్కులకు గానూ 466మార్కులు సాదించి జిల్లాస్దాయిలో ప్రధమస్దానంలో నిలిచింది.దీంతో కాలేజి యాజమాన్యంతోపాటు పలువురు విద్యావేత్తలు విద్యార్ధి శరణ్యను అభినందించారు.శరణ్య తండ్రి విద్యాశాఖలో సీఆర్‌పీ పనిచేయడం గమనార్హం.

## జగనన్న శాశ్వతభూహక్కు భూసర్వే కార్యక్రమం ప్రారంభం



**వలేటివారిపాలెం ఆగస్టు సెప్టెంబరు 1,ప్రభాతవార్త,**మండలంలోని పోలినేనిపాలెం, కలవళ్ల గ్రామాల్లో రెండో విడత జగనన శాశ్వత భూహక్కు,భూరక్ష పథకం స్వామిత్వలోభాగంగా గురవారం భూసర్వేకు శ్రీకారం చుట్టారు.డ్రోన్ కెమెరాల ద్వారా అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి భూముల సర్వేచేయడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పోలినేనిపాలెం సర్పంచ్ అమరేశ్వరి, ఎంపీటీసీ రవీంద్రలు అన్నా రు.కలవళ్లలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర వ హించాలని రెవిన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్దానిక తహసిల్దార్ సుందరమ్మ,ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఆర్.ఐ నరసయ్య,డివిజనల్ సర్వేయర్ మునలయ్య, మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, ఈవోఆర్డీ సుమంత్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు 7న ఇంటర్వ్యూలు

**వలేటివారిపాలెం ఆగస్టు సెప్టెంబరు 1, ప్రభాతవార్త,** మండలంలోని శింగమనేనిపల్లె, లింగపాలెం గ్రామాల్లో ఒక్కొక్క గ్రామంలో ఒకటి చొప్పున 2 వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.సేవాభావమే ప్రామాణికంగా 10వ తరగతి లేదా ఇంటర్ విద్యార్హతలు స్దానికులు ఈ నెల 5లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తుచేసి హార్డుకాపీలతో ఈనెల 7న ఇంటర్వ్యూలుకు హాజరుకావాలని ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు.

## గౌరి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు

**కలువాయి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** ప్రధమగణాధిపాతి..... ఆదిదేవునికి భక్తులు అడుగడుగన .... వేడుకలను వైభవంగా నిర్వహించారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రాంతాలలో వేడుకలను నిర్వహించారు.ముందుగా వినాయకునికి ప్రత్యేక మండపాలు వేసి విశేష అలకంరణతో స్వామి వారిని అలంకరించి పండితులు వినాయ వ్రత పూజలు నిర్వహించారు.భక్తులు ఇంటి నుండి ప్రత్యేకంగా ప్రసాదాలు,పిండి పదార్ధాలను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు.ఇందులో భాగంగా కలువాయిలోని పునగాని వారి వీధిలో ఏర్పాటు చేసిన గౌరి గణపతి గ్రామస్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఆప్రాంతానికి చెందిన ఉయ్యాల సుబ్బారావు ప్రత్యేక అలంకరణలో ఉన్న వినాయకుడ్ని అందించారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**లింగసముద్రం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** మండలంలోని జంపాలవారిపాలెం గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం అందిన సమాచారం మేరకు పేకాట నిర్వహకుల నుంచి రూ.3వేల వరకు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిజేశారు.

# ఇద్దరు చిన్నారులతో కలిసి ఆత్మహత్య



**వింజమూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జైభీం నగర్‌లో నివాసముం టున్న ఒక వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచ లంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల మేర కు సాదం వెంకట్రావ్ సుమారు 12సంవత్సరాల క్రి తం చెర్లోయడవల్లికి చెందిన డోలా నర్సింహు లు-న రస్వతిల చిన్న కుమార్తెను డోలా గీత ను వివాహం చేశారు. కొద్దిరోజులు సజావుగా సాగిన వారి సం సారం చిన్నపాటి మనస్పర్ధలతో గత కొన్ని నెలలుగా కాపురంలో ఒడిదుడుకులు ఉండడంతో గీత అన్న దమ్ములు, బంధువులు సర్ధిచెప్పి సంసారం చేసుకోమన్నారు. కాగా గత నెలలో కూడా గీత తన కుటుంబ సభ్యులకు తాను ఇక్కడ ఇబ్బందులు పడు తున్నానని తెలపడంతో తన అన్న త్వరలో వచ్చి సమస్యను పరిష్కరిస్తానని చెప్పాడన్నారు. ఈనేప థ్యంలో గురువారం భర్త వెంకట్రావ్ గ్యాస్ ఏజెన్సీ లో ఉద్యోగానికి పోగా మధ్యాహ్నం భోజనానికి ఇం టికి రావడంతో ఇంట్లో దేంతులకు చీరతో పిల్లలు, తాను ఉరేసుకొని మృతిచెందారు. ఈఘటనను చూ సిన భర్త కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చి మృతిచెందిన వారిని కిందికి దించి చూడగా అప్పటికే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని తెలి పారు.దాంతో చుట్టుప్రక్కల నివాసాలవారు ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో బిడ్డలతో కలిసి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందో నని ఆవేదన చెందారు. 9నెలలు తన గర్భంలో దాచుకొని కని పెంచి పెద్దచేసిన బిడ్డలపై మీద ఉన్న ప్రేమా నురాగాలను తెంచుకొని ఇద్దరు బిడ్డలతో సహా ఆత్మ





హత్య చేసుకోవడం దారుణమని గ్రామస్తులు వాపో యారు. గీత (32)కు ఒక కుమారుడు వెంకట్ (10), కుమార్తె చరిష్మ (5)ఈ విషయం తెలుసుకున్న కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపాని కుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించి మృతురాలి భర్త వెంకటరమణను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మృతురాలు గీత ఆత్మహత్య చేసుకున్న గల కారణాలపై విచారణ సాగిస్తున్నామని, మృతురాలి తల్లికి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలి భర్త వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు.

# ఉచిత రేషన్ తీసేసి.. పేదల కడుపులు కొట్టొద్దు

**కావలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వ పాలనలో అర్హులకు రేషన్ ఎగ్గొట్టొద్దని, పేదల కడు పు కొట్టొద్దని, సియం డౌన్‌డౌన్, వైసిపి డౌన్‌డౌన్ అంటూ టిడిపి నేతలు నిరసన నినాదాల ప్రదర్శ నతో కూడిన ధర్నా నిర్వహించారు. కావలి తహసీ ల్దారు కార్యాలయం వద్ద గురువారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో టిడిపి నేతలు భారీస్థాయిలో తరలి వచ్చి ధర్నా కార్యక్ర మం చేపట్టారు. తహసీల్దారుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినా యుడు, తటవర్తి వాసు, ఉప్పుటూరి బాలగురుస్వామి, గోళ్ల అమరజ్యోతి, విజయలక్ష్మి, రాధమ్మ, శ్రీదేవి, కాకి ప్రసాద్, దావులూరి దేవకుమార్, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, షేక్.మస్తాన్, మంచాల ప్రసాద్, పులి సుధాకర్, వేటూరి శివ, అక్కిలిగుంట సూర్యప్రకాష్, షేక్.రఫి అహ్మద్, నూతలపాటి శాంతకుమార్, శానంహరి, బూసి రవి, రవిగౌడ్, ఉప్పాల మాలకొం దయ్య, పులి రమేష్ యాదవ్, మద్దూరి రవి, అంబటి కిషోర్, సురేంద్ర,వేణు తదితరులు పాల్గొని మాట్లాడారు. జాతీయ ఆహారభద్రత చట్టం 2013 ప్రకారం అర్హులైన పేదలందరికి ఆకలి తీర్చడం ప్రభు త్వాల ధ్యేయమన్నారు. సియం జగన్‌రెడ్డి పాలనలో ఆహార భద్రతచట్టానికి తూట్లుపొడిచారన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలను ఈ ప్రభుత్వం బేకారు చేస్తుందన్నారు. ప్రతి రేషన్‌కార్డు దారునికి ఉచిత



బియ్యంఅందించాలని డిమాండ్‌చేశారు.లేకుంటే ప్ర జాఉద్యమం చేపట్టాల్సి వస్తుందనిహెచ్చరికలు చేశారు

## పర్యావరణాన్ని కాపాడుతున్న అలగానిపాడు యువత

**విడవలూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



ప్లాస్టర్‌ఫ్ ప్యారిస్ విగ్రహాలు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న రోజుల లోపర్యావరణ పరిరక్షణే ద్యేయంగా గత మూ డు సంవత్సరాల నుండి మట్టి వినాయకుడ్ని ఏర్పాటు చేసి పలువురికి ఆద్శంగా నిలుస్తు న్నారు అలగానిపాడు యువత.వీవర్స్ కాలనీ లో ప్రతి ఏడాది వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా వినాయకచవితిని పురస్కరించుకొని 7 అడుగులు మట్టి విగ్రహాన్ని తయారు చేశారు. మట్టి వినాయకుడ్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. విగ్రహానికి కెమికల్ రహిత రంగులు వేశారు.భావితరాలకు అలగానిపాడు యువత ఆదర్శం అని పలువురు వారిని అభినందిస్తున్నారు.

## ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ

**లింగసముద్రం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** మండలంలో ఇరువురు కుటుంబాల మధ్య ఘర్షణ జరగడంతో ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు కేసులు నమోదు చేశారు. ఎస్సై అందించిన వివరాల మేరకు నారసింహాపురం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు దారి విషయంలో గొడవపడి ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు. దీంతో ఇరువర్గీలపై కేసు నమోదు చేషశారు. అలాగే వీఆర్ కోట పంచాయతీ బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన మాదినేని మాలకొండయ్యను కొందరు దాడి చేసి గాయపరిచినట్లు పిర్యాది ఇచ్చిన రిపోర్టు మేరకు గురువారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**లింగసముద్రం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. గ్రామగ్రామాన వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని గణనాధుడికి నిత్య పూజలు జరుపుకుంటున్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంతో పాటు పెద్దపవని, చిన్నపవని, అన్నిబోయినపల్లి, మాలకొండరాయినిపాలెం, వీఆర్‌కోట, విశ్వనాథపురం, తిమ్మారెడ్డిపాలెం, మొగలిచర్ల, యర్రారెడ్డిపాలెం, పెంట్రాల పంచాతీల్లో చిన్న పెద్దవి సుమారు 100 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసుకుని లంబోదరునికి పూజలువైభవంగా పూజలు జరుగుతున్నాయి.

పోలీసు బందోబస్తు: విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు ప్రతి రోజు గ్రామాల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. కమిటీ వారికి పలు సూచనలు చేశారు. నిమజ్జనం జరుగు సమయాలలో యువకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా మాలకొండరాయినిపాలెం గణేశుడు:

మాలకొండరాయినిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దాదాపు 12 అడుగుల భారీ విగ్రహాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి తరలిరండి

**లింగసముద్రం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** నేడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమానికి లింగసముద్రం మండలంలోని వైఎస్సార్ అబిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల వైసీపీ అధ్యక్షులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, వైసీపీ మీడియా అధికార ప్రతినిధి వరికూటి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే షఫిలు సంయుక్త ప్రకటనలో కోరారు. ముందుగా స్థానిక ఓటయ్య సమాధి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరుగుతుందని తదనంతరం తేనీటి విందు కార్యక్రమం జరుగుతుందన్నారు.

## కార్పొరేట్ వైద్యసేవలను ప్రజలకు అందించడమే ధ్యేయం



**కావలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** కావలి ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలను అందించడమే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నాని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల బాధ్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ యన్ ప్రభాకర్ నా యుడు తెలిపారు. డాక్టర్ నాయుడు సతీ మణి స్వర్గీయ నీలిశెట్టి లక్ష్మి గంగాధరమ్మ 12వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ చెన్నయ్ గ్లోబల్ హెల్త్ సిటి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత మెగా లివర్ స్క్రీనింగ్ సూపర్ స్పెషాలిటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతో ఖరీదైన అధునాతన లివర్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా ఉచితంగా పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో లివర్ మార్పిడి నిపుణులు డాక్టర్ పివి రజనీకాంత్, డాక్టర్ యంఎన్‌వి నీలేంద్ర యశస్విలు పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల వైద్యులు డాక్టర్ యం లక్ష్మి శాలిని, డాక్టర్ పి సుధీర్ కుమార్, డాక్టర్ సిహెచ్‌చ్ వినోద్ వినయ్ బాబులు పల్గొని వైద్యసేవలు అందిస్తారన్నారు. ఈ సమావేశంలో గ్లోబల్ హెల్త్‌సిటి మార్కెటింగ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఇప్పటివరకు లక్షకు పైగా ఆపరేషన్లు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. కావలి ప్రాంత ప్రజలకు ఈ మెగా ఉచిత శిబిరంలో పాల్గొని వైద్యసేవలు పొందాలని కోరారు.



## శివాజీ సెంటర్‌లో ఘనంగా ఉట్టి మహోత్సవం



సంగం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలో ని శివాజీ సెంటర్‌లో ఘనంగా ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. యువకులంతా కోలహలంగా ఉట్టిమహోత్సవాన్ని వేడుకగా చేశారు. ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు చేశారు. రాత్రికి శిద్ధి, బుద్దిలతో గణనాధుని కళా ్యణాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈకార్యక్రమంలో శివాజీసెంటర్ యూత్ కాకు మదుసూదన్‌యాద వ్, కాకుమదన్, పవన్, సురేష్, గంగయ్య, జీ వన్‌కుమార్, హరికృష్ణా, వేణు, వినయ్, తదితరులు పాల్గొన్నారు

## కలిగిరిలో అన్నదాన కార్యక్రమాలు

**కలిగిరి, శెప్టెంబర్ 1, ప్రభాతవార్త;** వినాయక చవితి సందర్బంగా గురువారం కలిగిరిలోని గణనాదుని మండపాల వద్ద బారీస్తాయిలో అన్నదార కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో అన్ని వీదుల కూడళ్లలో వినాయక మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. యువత ఉత్సా హంతో ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. రెండవ రోజైన గురువారం విఘ్నేశ్వరునకు ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కలిగిరిలో రక్తదాన శిబిరం




**కలిగిరి, శెప్టెంబర్ 1, ప్రభాతవార్త;** జనసేన అద్యక్షులు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ 51వ జన్మ దిన వేడుకలు కలిగిరిలో పవన్ అబిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా నియోజకవర్గ స్తాయిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. పవన్ కల్యాణన51వ పుట్టినరోజును పురస్కరించుకొని 51యూనిట్ల కర్తదానాలు చేసినట్లు కలిగిరి మండల జనసేన అద్యక్షులు దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా దిలీప్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోని భావితరాలభవిష్యత్ బాగుకోనం పవన్‌కళ్యాణ్ జనసేనను స్తాపించడంజరిగిందన్నారు. జనవిజ్ఞాన వేదిన జిల్లా మాజీ అద్యక్షులు మేడం పెంచిల నిరిశిం హారెడ్డి, జన సైనికులు రవీంద్ర, వెంకట్, నరేంద్ర, రసూల్, శ్రీనివా సులు, నరిశింహ, రహంతుల్లా, తదిత రులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబర్1 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆయన మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సి న పన్నుల వసూళ్లపై కూడా దృష్టి సారించి సకాలంలో లక్ష్యాలు సాధించేలా చూడాలన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణాలు వేగవంతం అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## టోల్‌ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ ఉద్యోగులు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో శాఖకు కూడా తమవంతు సహకారం అందించాలని ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ అన్నారు. కోవూరులోని గ్రామ పంచాయతీలో సచివాలయ ఉద్యోగులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అక్రమ మద్యం నాటుసారా, అక్రమంగా ఇసుక రవాణాపై గ్రామ సచివంఆయల ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టి తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా టోల్‌ఫ్రీ నెంబర్ 14500 ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సై శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు



**కోవూరు, సెప్టెంబర్1 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న రాధాకృష్ణారెడ్డి గెస్ట్‌హౌస్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా 150 కేజీల మట్టితో ప్రత్యేకంగా వినాయక ప్రతిమను తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వినాయక ప్రతిమను కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీహరి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమ లను ఏర్పాటు చేసి పూజలు చేసుకుంటే పర్యావరణ పరిరక్షణకు సహకిరించిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనూప్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి మిత్రమండలి సభ్యులు జగదీష్ స్వామి, సాయి యశ్వంత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



**కోవూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు దండి సురేష్ అనురాధ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దండి వీర రాఘవరెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సుబ్బమ్మ , కుమారులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. గురువారం మధ్యాహ్న వరకు కోవూరు పురవీధుల్లో అంగరంగ వైభవంగా సాగింది.

## ఆనందోత్సాహాల మధ్య ఉట్టి మహోత్సవం



కోవూరు, సెప్టెంబర్1ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉట్టి మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా విగ్రహ మండపాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో యువకులు ఉత్సాహంగా ఉట్టి మమోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రహదారిని పరిశీలించిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరురూరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గంలో నగరంలోని అపోలో జంక్షన్ నుండి జాతీయ రహదారి వరకూ కొనసాగే రహదారి మరామతు పనులను చేపట్టాలని అధికారులను వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. రహదారిని గురువారం స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రహదారి ఆర్.బి, జాతీయ రహదారి పరిధిలోకి రాని నేపథ్యంలో నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో పనులను చేపట్టి పూర్తిచేయాలని సూచించారు. త్వరలోనే మెరుగైన రహదారిని నిర్మించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సి న బాధ్యత తమపై ఉందన్నారు. స్థానిక కార్పోరేటర్లు పేనేటి సుధాకర్, అశోక్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



**నెల్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** విఘ్నాలు తొలగించే ఏకదంతుడు ప్రజలందరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు. గురువారం కోటంరెడ్డి నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గజానన విగ్రహాలను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి సామాన్యుల 'జీవితాల్లో అంధకారం' నెలకొందన్నారు. నిత్యావసర వస్తువులు భారీగా పెరగడంతో పండుగలు జరుపుకోవాలంటే నిరుపేదలు భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. వినాయకుని చల్లని ఆశీస్సులతో టీడీపీ అధికారంలోకి రానుందని, సామాన్యుల కష్టాలు తీరబోతున్నాయని శ్రీనివాసులురెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గణేష్ ఉత్సవాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు అన్న వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు కువ్వారపు. బాలాజీ, మామిడాల. మధు,

## బీసీఎల్ఎస్‌తో రోగికి అత్యవసర సేవలు



**నెల్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** ఆసుపత్రికి వచ్చే లోపే రోగి కుప్పకూలిపోతుంటే బేసిక్ కార్డియో పల్మనరీ లైఫ్ సపోర్టు (బీసీఎల్ఎస్) సేవలం దించడం ద్వారా ప్రాథమిక వైద్యం చేస్తూ ప్రాణాలు నిలబెట్టవచ్చుని ప్రభుత్వ పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ వెల్లడించారు. గురువారం దర్గామిట్టలోని పెద్దాసుపత్రిలో బేసిక్ కార్డియో పల్మనరీ లైఫ్ సపోర్టు ల్యాబ్‌ను అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దానాయక్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చినా, రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలిగి పడిపోయినా ఆసుపత్రికి రోగిని తీసుకువెళ్ళేలోపు చేసే సీపీఆర్ చికిత్సా విధానాలు రోగి ప్రాణాలు నిలబెడతాయన్నారు. సీపీఆర్ గురించి నర్సింగ్ స్టాఫ్‌తోపాటు, పారామెడికల్ స్టాఫ్, శానిటరీ, సెక్యూరిటీ తదితర మొత్తం శిక్షణ పొందాలన్నారు. శిక్షణ పొందడం ద్వారా ఇంటి చుట్టుపక్కల గాని, రోడ్లు మీద గాని అనుకోకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అత్యవసరంగా ప్రాథమిక చికిత్స చేయడం ద్వారా రోగిని కాపాడుకుంటామన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల, పెద్దాసుపత్రి అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు. లక్ష్మీసునంద మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉండే సిబ్బందికి ఇక మీదట ఈ బీసీఎల్ఎస్ ల్యాబ్‌లో వైద్య నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందువల్ల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. అనంతరం సీపీఆర్ శిక్షన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడీఎస్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, అభిషేక్, అనస్థీషియా డిపార్టుమెంటు హెచ్ఓడీ డాక్టర్ బాలసుబ్రమణ్యం, పలువురు అనస్థీషియన్‌లు పాల్గొన్నారు.

## మార్కెట్ వీధిలో కోలహలంగా ఉట్టి మహోత్సవం



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని మార్కెట్ వీధిలో వ్యాపారస్తులుఉట్టిమహోత్సవాన్ని కోలహలంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి వారి గుడి వద్ద నుండి యువకులు ఉట్టిని ఉరేగింపుగా తీసుకొని వచ్చి వేడుకగా రంగులు చల్లుకుంటుగణేష్ మహారాజ్‌కి జై అంటు ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## సంగం అభ్యర్థులకు ఆత్మకూరులో ఇంటర్వ్యూలు



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని సంగం మండలానికి సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు ధరఖాస్తు చేసుకు న్న అభ్యర్ధులకు ఈనెల 3 వ తేది ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ సౌజన్య తెలిపారు. ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగ న్‌వా డీ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ ్యర్ధులు తమ యొక్క ఒరిజనల్ సర్టిఫికేట్స్ జెరాక్స్ కాఫీలతో పాటు ప్రాజక్టు ఆఫీస్ నుండి పొందిన కాల్ లెటర్‌తో తప్పనిసరిగా ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఈ సందర్బంగా ఆమె తెలిపారు.

## వినాయకుని నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి

**అనంతసాగరం, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరం చెరువులో వినాయకుని నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండలఅభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ గురువారం తెలిపారు. ఈసందర్బంగా చెరువు సమీపంలోని కంపచెట్లను తొలగించామన్నారు. సోమశిలలో ఆపాన్ పనులు జరుగుతున్న దృష్ట్యా వినాయక నిమజ్జనాలు అనంతసాగరం చెరువులోనే చేసుకోవాలన్నారు. నిమజ్జనం ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శి కరీముద్దీన్, ఎఎస్ఐ ఎస్.కె.మస్తాన్‌బాషా పరిశీలించారు. అనంతసాగరం ఎస్ఐ సంతోష్‌రెడ్డి, సోమశిల ఎస్ఐ ఎస్.కె.మాబుసుభాని ఆదేశాల మేరకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## వినాయక నిమజ్జనం 'సాగరం' చెరువులోనే

**అనంతసాగరం, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాలు కరోనా కారణంగా వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించకపోవడంతో గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు ఈసంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నారు. కాగా సోమశిల జలాశయంలోని ఆప్రాన్‌ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగుతుండగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమాలు సోమశిలలో లేవనిసోమశిల ఎస్ఐ ఎస్.కె.మహబూబ్‌సుభాని గురువారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యనిర్వాహకులు అనంతసాగరం చెరువులో వినాయకుని నిమజ్జనం చేయాలని ఆయన తెలిపారు.

## వినాయక విగ్రహాలను సందర్శించిన సిఐ

**మర్రిపాడు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా మర్రిపాడు మండలంలోని పలు వినాయక విగ్రహాలను ఆత్మకూరు సిఐ వేణుగోపాల్‌రెడ్డి సందర్శించారు. మండలంలో వినాయక మండలా వద్దఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సి న బాధ్యత కమిటీ మెబర్లదేనని సూచించారు. మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. సోమశిల ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేయిస్తున్నారని కావున వినాయక విగ్రహాలు నిమజ్జనం కొరకు సోమశిలకు కాకుండా అనంతసాగరం చెరువులో విగ్నేశ్వరుని విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఎటువంటి గొడవలు లేకుండా వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు ఇన్‌చార్జ్ ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## వాడవాడలా వినాయకునికి పూజలు

**వింజమూరు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలో వినాయకుని పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాధులను వాడవాడలా కొలువుదీరారు. వింజమూరులోని బంగ్లాసెంటర్‌లో గోనుగుంట రామయ్యశెట్టి కళ్యాణమండపంవద్ద , స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద, యాదవబజార్‌లో, కొత్తూరు, యర్రబలిపాళెం, పాతూరు, బిసికాలనీ, సుజాతనగర్ తదితర ప్రాంతాల్లో గణనాదులు కొలువుదీరి ఉన్నారు. భాద్రపద చివితినాడు వినాయకుని ఉత్సవాలను ఎంతో ఘనంగా ప్రజలు జరుపుకుంటున్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలంటూ కలెక్టరేట్ వద్ద నిరసన




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పాలిటశాపంగా తయారైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీఎన్‌జిఓ అసోసియేషన్ నెల్లూరుజిల్లాశాఖ ప్రతినిధులు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలన్న నినాదాలతో కూడిన ప్లేకార్డులు చేతబట్టి కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ నెల్లూరుజిల్లాశాఖ కార్యదర్శి-ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు-ఏపిజేఏసీ నెల్లూరుజిల్లా కన్వీనర్ నాయుడు వెంకటస్వామి ఈ సందర్బంగా మాట్లాడుతూ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు సీపీఎస్ పుట్టినరోజైన సెప్టెంబర్ 1వ తేదీని విద్రోహదినంగా పాటిస్తూ కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇకనైనా ఆ మాట నిలబెట్టుకోవాలన్న ఆయన ముఖ్యమంత్రి పీఠమెక్కి మూడేళ్లవుతున్నా ఆ విషయం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. పెన్షన్ ఉద్యోగి హక్కుగా పేర్కొన్న ఆయన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి సీపీఎస్ రద్దుపై దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. ఓపీఎస్‌కు ప్రత్యామ్యాయంగా ప్రభుత్వం అమలుచేస్తామంటున్న జీపీఎస్‌ను తాము ఎట్టి పరిస్దితులలో అంగీకరించేది లేదన్న నాయుడువెంకటస్వామి ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ఆమోదయోగ్యమైన ఓపీఎస్‌ను తిరిగి అమలుచేయాలన్నారు. ఉద్యోగికి సామాజిక భద్రత లేని సీపీఎస్‌ను తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేసిన ఆయన సామాజిక బాధ్యతతో ఓపీఎస్‌ను పున:ప్రారంభిం చాలన్నారు. ఇక ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు సంబందించిన పెండింగ్ డిమాండ్లన్నీ తక్షణమే పరిష్కరించాలన్న ఆయన 11 వేతన సవరణలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని.. పెండింగ్‌లో వున్న రెండు డిఏలను తక్షణమే విడుదల చేయాలని.. ఔట్‌సోర్సి ంగ్-కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సంఘనేతలయిన లక్కాకుల పెంచలయ్య, పులిసతీష్‌బాబు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన పసుపులేటి సుధాకర్ జన్మదిన వేడుకలు

**కావలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు, పిఎస్ఆర్ చారిటబుల్



ట్రస్టు అధినేత పసుపులేటి సుధాకర్ జన్మదిన వేడుకలు కావలిలో ఘనంగా జరిగాయి. కావలి పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో పసుపులేటి సుధాకర్ అభిమానుల సారధ్యంలో భారీ కేకును కట్‌చేశారు. అందరికి అందచేసి ఆనందాన్ని వ్యక్తంచేశారు. కావలి ఏరియా వైద్యశాలలోని రోగులకు, కావలి రూరల్ మండలం తాళ్లపాలెం హెల్త్‌సెంటర్, బోగోలు మండలం ముంగమూరు ఎయిడ్స్ కేంద్రం రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణి చేశారు. ఆ కేంద్రాలలో జన్మదిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ అభిమానులు ఉప్పాల యల్లారావు, గుంజి ప్రసన్నకుమార్, గుర్రంకొండ అరుణ్‌కుమార్, అభిమానులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలువాయి అభ్యర్ధులకు ఆత్మకూరులో ఇంటర్వ్యూలు

**కలువాయి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** పొదలకూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని కలువాయి మండలానికి సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు, ఈనెల 3 వ తేది ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ అన్నపూర్ణమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ ్యర్ధులు తమ యొక్క ఒరిజనల్ సర్టిఫికేట్స్ జెరాక్స్ కాఫీలతో పాటు ప్రాజక్టు ఆఫీస్ నుండి పొందిన కాల్ లెటర్‌తో తప్పనిసరిగా ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఈ సందర్బంగా ఆమె సూచించారు.

## 20 వేల ఉలన్ బాల్స్‌తో గణనాధుడు



**కోవూరు,సెప్టెంబర్1 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ఠాగూర్ యూత్ మిత్రమండలి గత పది సంవత్సరాలుగా వివిధ విభిన్న ఆకృతులతో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. ఈ వినాయక చవితి సందర్భంగా ఠాగూర్ మిత్రమండలి ప్రత్యేకంగా చొరవ తీసుకుని 20 వేల ఉలన్ బాల్స్‌తో గణనాధుడుని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఈ విగ్రహాన్ని చూసేందుకు తరలి వస్తున్నారు.

## జిల్లాలో 83.95 శాతం పెన్షన్ల పంపిణీ

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** జిల్లాలో సెప్టెంబర్ నెలకు సంబందించిన సామాజిక పెన్షన్ల పంపిణీ మొదటిరోజైన గురువారం 83.95 శాతం జరిగింది. మొత్తం 3,06,367 మందికి సామాజిక పెన్షన్లకు సంబంధించిన నగదు చెల్లించాల్సివుండగా అందులో మొదటిరోజైన గురువారం 2,57,204 మందికి వాలంటీర్లు నగదు అందజేశారు. మండలాల వారీగా రాపూరులో 91.04 శాతం, కొడవలూరులో 90.32 శాతం, వెంకటాచలంలో 90.5 శాతం, ఆత్మకూరు అర్బన్‌లో 89.59 శాతం, సంగంలో 89.55 శాతం, అల్లూరులో 89.6 శాతం, బుచ్చిరెడ్డిపాలెం అర్బన్‌లో 88.84 శాతం, కోవూరులో 88.74 శాతం, బుచ్చిరెడ్డిపాలెం రూరల్‌లో 88.7 శాతం, మనుబోలులో 88.68 శాతం, ఇందుకూరుపేటలో 87.85 శాతం, నెల్లూరు రూరల్‌లో 87.8 శాతం, తోటపల్లిగూడూరులో 87.17శాతం, ఏఎస్‌పేటలో 86.88 శాతం, ఆత్మకూరు రూరల్‌లో 85.61శాతం,కలువాయిలో 85.4శాతం, సైదాపురంలో 84.93శాతం, పొదలకూరులో 84.69 శాతం, కావలి అర్బన్‌లో 84.34 శాతం,అనంతసాగరంలో 84.1 శాతం, విడవలూరులో 83.66 శాతం, నెల్లూరుఅర్బన్‌లో 83.5 శాతం, బోగోలులో 83.44 శాతం, ఉదయగిరిలో 83.26 శాతం, ఉలవపాడులో 82.36 శాతం, కలిగిరిలో 82.24 శాతం, సీతారాంపురంలో 82.09 శాతం, కావలి రూరల్‌లో 82.04 శాతం, కందుకూరు అర్బన్‌లో 81.85 శాతం, కొండాపురంలో 80.91 శాతం, జలదంకిలో 80.25 శాతం, దుత్తలూరులో 79.96 శాతం, ముత్తుకూరులో 79.95 శాతం, మర్రిపాడులో 79.31 శాతం, చేజర్లలో 79.26 శాతం, వరికుంటపాడులో 78.42 శాతం, లింగసముద్రంలో 78.41 శాతం, దగదర్తిలో 77.18 శాతం, గుడ్లూరులో 77.1 శాతం, వలేటివారిపాలెంలో 76.3 శాతం, కందుకూరు రూరల్‌లో 75.95 శాతం మేర పెన్షన్ల పంపిణీ జరిగింది.

## రాష్ట్రంలో ఏడు దోపిడీలు



**నెల్లూరురూరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త** ప్రపంచంలో ఏడు వింతలు మాదిరిగా రాష్ట్రంలో ప్రస్తుత వైకాపా పాలనలో ఏడు రకాల దోపిడీలు జరుగుతున్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య ఆరోపించారు. గురువారం తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు నగర, రూరల్ పార్టీల ఆధ్వర్యంలో అధికార వైకాపా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతోందని ఆరోపిస్తూ నగర, రూరల్ తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిద దోపిడీలను టిడిపి పక్షాన అడ్డుకుంటామని హెచ్చరించారు. గ్రావల్, ఇసుక, గంజాయి, ప్రభుత్వ భూములు, నవరత్నాలు తదితరాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రం మాఫియాలకు అడ్డాగా మారిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులు వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. పేదలకిచ్చే రేషన్‌బియ్యంలో సైతం మాఫియాను సృష్టించడం విచారకరమన్నారు. టిడిపి నాయకులు ఉచ్చి భవనేశ్వరిప్రసాద్, పనబాక భూలక్ష్మి, రేవతి, పిట్టి సత్యనాగేశ్వరరావు, మామిడాల మధు, సాబీర్‌ఖాన్, కనుపర్తి గంగాధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన అజీజ్



**నెల్లూరురూరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని బుజబుజనెల్లూరు స్థానిక నేతాజీ కాలనిలో వినాయక ఉత్సవాల సందర్భంగా గురువారం ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు, రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, అన్నదానం మహాపుణ్య కార్యమన్నారు. ఆర్భాటాలకు పోకుండా పేదలకు అన్నదానం చేయడం మంచిదన్నారు. మట్టి విగ్రహాలను వాడాలని సూచించారు. నాయకులు జలదంకి సుధాకర్, అబిదసుల్తాన, పెంచలయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందించాలి



**సైదాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని పొదలకూరు వ్యవసాయశాఖ ఏడీ కె.శివనాయక్ తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు, ఉద్యాన సహాయకులకు వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఈ- పంట నమోదు, పిఎం కిసాన్, ఈ-కేవైసీ, రైతు భరోసా వంటి పథకాలపై వారికి వివరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు కచ్చితంగా ఈ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిదశ నుండే ఎన్నికలపై అవగాహన అవసరం



**నెల్లూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త-విద్య** విద్యార్ధి దశ నుండే ఎన్నికల నియమావళిపై అవగాహన అవసరమని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక రమేష్‌రెడ్డి నగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో విద్యార్థులకు కేబినెట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకున్న ఆయన విద్యార్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు కేబినెట్ ఎన్నికలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏజిఎం రమణారెడ్డి, ప్రిన్సిపాల్ కీర్తి, అకడమిక్ ఢీన్ యుగంధర్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎల్‌డీఓలతో డీపీఓ ముఖాముఖీ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** జిల్లాలో నూతనంగా నియమించబడ్డ డిఎల్‌డిఓ (డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారులు)లతో జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి గురువారం నెల్లూరు పంచాయితీ కార్యాలయంలోని తన కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎంపీడీఓలకు డీఎల్‌డీఓలుగా పదోన్నత కల్పించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లాలో నియమితులయిన డిఎల్‌డ ఓలతో సమావేశమైన డిపిఓ క్షేత్రస్థాయిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు..వారి పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. డిఎల్‌డీఓలు తమకు కేటాయించిన డివిజన్లలో అభివృద్ధికి దృష్టి పెట్టాలన్న డిపిఓ డివిజన్‌లలోని గ్రామ-వార్డు సచివాలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమ పథకాలను పర్యవేక్షించాలని. ఆయా పథకాలు సజావుగా సాగేలా సమీక్షలు జరపాలన్నారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయాల ద్వారా అందించబడుతున్న ఈ-సర్వీస్‌లు, ఆధార్‌సేవలు. సీఎస్‌సీ సేవలు తదితరాలపై, రోజువారీగా నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమం డిఎల్‌డీఓలకు అవగాహన కల్పించారు.

## డాక్టర్ జిఎస్ఆర్ తాగునీటి పథకం ప్రారంభం

**మర్రిపాడు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లిలో కేంద్ర రక్షణశాఖ సలహాదారు డిఆర్‌డిఓ మాజీ చైర్మెన్ గుండ్రా సతీష్‌రెడ్డి , ఎస్‌వి యూనివర్శిటీ ప్రొఫెసర్‌వై.వి.రామిరెడ్డిల సహకారంతో గురువారం తాగునీటి శుద్ధి పథకాన్ని ప్రారంభించారు. డిఆర్‌డిఓ ఉద్యోగి మహిమలూరు శ్రీనివాసులు, రామస్వామిపల్లి మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ సోమవరపు దశరధరామిరెడ్డిలు ఈ పథకాన్ని ప్రారంభించారు. 4లక్షల రూపాయల విలువైన ఈ పథకాన్ని తమ గ్రామానికి మంజూరు చేయిం చిన డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు చిట్టెం శ్రీనివాసులు, చిలకా మస్తాన్‌రెడ్డి, రేవూరురమణారెడ్డి, మునగచర్ల వెంకటేశ్వర్లు, రేవూరు గోపాల్‌రెడ్డి, డిసిపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీవాసవీనగర్‌లో కోలహలంగా ఉట్టి మహోత్సవం



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం శ్రీవాసవీనగర్‌లో ఉట్టి మహోత్సవం యువకులు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీవాసవీమాత ఆలయం వద్ద నుండి చెన్నూరురోడ్డులోని వినాయకుడి గుడి వరకు యువకులు ఉట్టిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. అక్కడి నుండి పెద్ద ఎత్తున రంగులు చల్లుకుంటు ఉట్టిని తీసుకొని వచ్చి ఉట్టిమహోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు ఈ ఉట్టి మహోత్సవంలో పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**సైదాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 1 నుంచి బయోమెట్రిక్ ఆన్‌లైన్ అటెండెన్స్‌ను పక్కాగా అమలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, దీంతో గ్రా మాల్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆన్‌లైన్ అటెండెన్స్ విధానం పాటించకపోతే జీతాల్లో కోత ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా విద్యాశాఖలో ఫేస్ రికగ్నేషన్ యాప్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించాలని తెలి పారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## పెద్దాసుపత్రిలో హెచ్‌డీఎస్ కమిటీ తనిఖీలు



**నెల్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** రోగులకు అందుతున్న సేవలపై పెద్దాసుపత్రిలో ఆ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద ఆధ్వర్యంలో గురువారం పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల వార్డులను పరిశీలించారు. నర్సింగ్ సిబ్బంది సేవలు గురించి ఆరా తీశా రు. ఐపీభవనం రెండో అంతస్థులోని రోగుల వార్డులో ముగ్గురు శానిటరీ వర్కర్స్ ఉండాల్సిన చోట సమ యానికి ఒక్కరూ కూడా అందుబాటులో ఉండకపోవడంతో ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శానిటరీ సిబ్బంది యూనిఫాం ధరించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి,నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## రైతులందరూ ఈకేవైసీ చేయించుకొనేలా చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త** పీఎంకిసాన్‌కు సంబంధించి రైతులందరూ ఈకేవైసీ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ యాంత్రీకరణ ఏడి గుమ్మడి అనిత గ్రామ వ్యవసాయ-ఉద్యాన సహాయకులకు సూచించారు. గురువారం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంలో నెల్లూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని నెల్లూరు, వెంకటాచలం, మనుబోలు మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ-ఉద్యాన సహాయకులకు పీఎంకిసాన్ ఈకేవైసీ చేయించే ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ యాంత్రీకరణ ఏడి గుమ్మడి అనిత ఈకేవైసీ చేయాల్సిన వైనంపై వారికి వివరించారు. ప్రతి రైతునూ సంప్రతించి ఓటీపీ ఆధారంగా ఈకేవైసీ చేయించాలన్న ఆమె ఈకేవైసీ త్వరితగతిన అయ్యేందుకు రైతులు తమ ఆధార్‌నెంబర్‌ను..ఫోన్‌నెంబర్‌ను మీ-సేవాకేంద్రం ద్వారా అనుసంధానం చేసుకోవాలన్నారు. ఆ విధంగా అయితేనే ఈకేవైసీ ఓటీపీ వస్తుందన్న అనిత ఫోన్‌నెంబర్ అనుసంధానం కాని రైతులు కామన్ సర్వీస్‌సెంటర్‌కు వెళ్ళి వేలిముద్ర వేయాల్సివుందన్నారు. ఈకేవైసీ చేయించుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 7వ తేదీ తుదిగడువుగా పేర్కొనడం జరిగిందన్న ఆమె ఆలోగా అందరు రైతులతో ఈకేవైసీ చేయించాలన్నారు. ఈకేవైసీ నమోదుపై ఎటువంటి సందేహాలున్నా తనకు (9440527003) ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు ఈ సందర్భంగా ఈ-క్రాప్ నమోదు గురించి తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాధికారులు నాగమోహన్, శ్రీహరిత, కరుణాకర్, జహీర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరగాలి



**కావలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** కావలి పట్టణ ముసునూరు దళితులు కరుణాకర్ ఆత్మహత్యోదంతంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిలను ముద్దాయిలుగా చేర్చాలని తెలుగుదేశంపార్టీ నేతలు డిమాండ్ చేశారు. కొండేపి శాసనసభ్యుడు డోలా బాల వీరాంజనేయస్వామి, గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్‌బాబు, టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ సభ్యులు ఎంఎ స్‌రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని రమణయ్య, టిడిపి కావలి నియోజకవ ర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడులు గురువారం ముసునూ రులోని కరుణాకర్ నివాసానికి వెళ్లారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గతనెల 20వ తేదీ వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్ రెడ్డిల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నట్లు దళిత యువకుడు కరుణాకర్ సూసైడ్ నోటు రాశారన్నారు. ఇప్పటికి పన్నెండు రోజులైనా వారిద్దరు అరెస్టు కాకుండా కాపాడుతున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిలను ఈ కేసులో ముద్దాయిలుగా చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిని, సురేష్ రెడ్డిలను అరెస్టు చేయడంతో పాటు కరుణాకర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేదాక తెలుగుదేశంపార్టీ ఉద్య మం చేపడుతుందని వారు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. కరుణాకర్ అప్పులబాధతో మృతిచెందాడని వైసిపినేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాట్లాడడం మంచి పద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. కరుణాకర్ మృతి సంఘటనలో తెలుగుదేశంపార్టీ స్పందించి జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో కరుణాకర్ కుటుంబానికి న్యాయం జరిగే దిశలో చర్యలు సాగుతున్నాయన్నారు. కరుణాకర్ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రంలోని దళితులందరూ వేలాదిగా కావలికి తరలివచ్చి ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు. దళితులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టేందుకే జగన్ ప్రభుత్వం వచ్చిందని దుయ్యబట్టారు. ఈ దౌర్జన్యాలకు స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాట్లాడిన తీరుతెన్నులను ఖండిస్తూ హెచ్చరికలు చేశారు. మన్నెమాల సుకుమా ర్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. అంబేడ్కర్ రాజ్యాంగం మేరకు కరుణాకర్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయం అందించాల్సి ఉందన్నారు. కావలి నియోజకవర్గంలో భూదందా, గ్రావెల్ దందా, యిసుక దందా ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అంటూ వైసిపి నేతలపై విరుచుకుపడ్డారు. వైసిపి నేతలు చేస్తున్న అరాచకాలు కావలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునన్నారు. వారివెంట టిడిపినేతలు జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, కాకి ప్రసాద్, ఆత్మకూరు నాగరాజు, దేవకుమార్‌మాదిగ్, కోటా రమేష్, తటవర్తి వాసు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరి చంద్రశేఖర్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కరుణాకర్ కుటుంబానికి చేపలు పట్టుకుని అమ్మేహక్కు కల్పించాలి



**కావలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** వైసిపి నేతల వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ కుటుంబానికి చేపలు పట్టుకుని అమ్ముకునే హక్కు కల్పించాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. గురువారం కొండేపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌బాబు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అద్యక్షుడు యంయస్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు మందాటి చెరువును సందర్శించారు. చెరువులో కరుణాకర్ పెంచిన చేపలను పట్టించి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మీడియాతో మాట్లాడారు. కరుణాకర్ కుటుంబానికి చేపలను పట్టుకుని అమ్ముకునే స్వేచ్ఛను, హక్కును ప్రభుత్వం కల్పించాలన్నారు. మృతుడు కరుణాకర్ భార్యకు వెంటనే ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. వారి పిల్లలకు మంచి చదువు చెప్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తాకట్టులో ఉన్న కరుణాకర్ ఇంటిని విడిపించి వారికే అప్పచెప్పేలా చర్యలు చేపట్టాలన్నారు. కరుణాకర్ కుటుంబానికి తెలుగుదేశంపార్టీ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందన్నారు. వైసిపి నేతల బెదిరింపులకు చరమగీతం పాడుతామన్నారు. ఈ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంతవరకు కావలికి వస్తుంటానని టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ అద్యక్షుడు యంయస్ రాజు హెచ్చరికలు చేశారు. వైసిపి నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఏమి పీకుతాడో.. చూస్తానంటూ హెచ్చరికలు చేశారు. ఈ మందాటి చెరువులో మట్టిపోసి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డిలు వారి డ్రైవర్లకు, తాపీదార్లకు పట్టాలు ఇప్పించినట్లు తెలుస్తుందన్నారు. వెంటనే వాటిని రద్దుచేసి విచారణ చేయించాలన్నారు. ఈ చెరువు ద్వారా నీటితో సాగు ఎక్కడ జరుగుతుందో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. అక్రమ లేఅవుట్లతో, భూదందాలతో స్థలాలన్ని కబ్జా చేస్తుంటే సాగు ఎక్కడిదని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. కావలి పట్టణంలోని అక్రమ లేఅవుట్లపై, చెరువులు, గుంటలు, శ్మశానాల ఆక్రమణలపై వెంటనే విచారణ చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎక్కువగా తరలివచ్చి పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## ఉద్యమాల పేరుతో నిర్బందించండం, కేసులుపెట్టడం దారుణం




బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త ఉద్యమాలపేరుతో నిర్బందించడం, కేసులు పెట్టడం ఉద్యోగులను ఉపాధ్యాయులను ఇంటి వద్ద నిర్బందించి కేసులు పెట్టడం దారుణమని యు టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వివి శేషులు విమర్శించారు.గురువారం బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యా లయం వద్ద బుచ్చి,సంగం,దగదర్తి మండలాల యుటిఎఫ్ నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం ఇన్ చార్జి తహసిల్దారు రమాదేవికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వివి శేషులు మాట్లాడుతు 2004వ సంవత్సం సెప్టెంబర్ 1 వ తేదిన అమలులోకి తీసుకొని వచ్చిన సిపిఎస్‌ను రద్దు చేయాలని కొన్ని సంవత్సరాలు ఉద్యమాలు,పోరాటాలు జరుగుతూనే వున్నాయని అన్నారు.సిపిఎస్‌ను అమలులోకి తీసుకొని వచ్చిన సెప్టెంబర్ 1వ తేదిన ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్రోహదినంగా ప్రకటించామని పేర్కున్నారు. సిపిఎస్‌ను రద్దుచేస్తామంటు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామిని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి తమకు ఇచ్చినహామి అమలుకోసం పోరాడుతుంటే పోలీసులు ఉద్యమాలపై కేసులు పెట్టడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ప్రత్యామ్నయంగా చెబుతున్న జీపిఎస్ విధానం తమకు ఏ మాత్రంఆమోదయోగ్యం కాదని అన్నారు.సిపిఎస్ ను రద్దుచేసేవరకు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.ముఖ్యమంత్రి ఇప్పటికైన ఇచ్చినహామిని నిలబెట్టుకోవాల ని,ఉపాద్యాయులపై మోపిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాకార్యదర్శి నాగిరెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్లు విరమా దేవి ,కె వి శ్రావణ్‌కుమార్,సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలు సుమల్లికార్జున, జిల్లాకుటుంబ సంక్షేమ పథకం డైరక్టర్ టిగోపాలకృష్ణమూర్తి,బుచ్చి,సంగం,దగదర్తి మండలాలఅద్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ అహ్మద్‌భాషా,ఎస్ హజరత్‌బాబు,షేక్ నయిం,గంగాదర్,ఎంరసూల్,మహిళాఉపాద్యాయునిలు జానకి,శ్రావణీ,రమణీ, విజయలతోపాటు మూడుమండలాల యుటిఎఫ్ సీనియర్‌నాయకులు,కార్యకర్తలునాయకులు పాల్గోన్నారు.